ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 22.11.2025 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు పుట్టపర్తిలో సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలలో పాల్గొంటున్నారు.

2. తలస్సేమియా వ్యాధి పీడితులకు కోల్ ఇండియా లిమిటెడ్ ప్రవేశపెట్టిన ఉచిత చికిత్స పథకాన్ని ఆయా రాష్ట్రాలలో అందుబాటులోకి తెస్తామని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చెప్పారు.

3. 2047 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మూడు ట్రిలియన్ డాలర్ల స్థాయికి తీసుకు వెళ్లే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు.

4. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఈరోజు అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని, దీని ప్రభావంతో పలు జిల్లాలలో అక్కడక్కడా తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు కురియవచ్చని వాతావరణ కేంద్రం తెలిపింది.

-------------------------

రాష్ట్రపతి వీడ్కోలు

రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము రెండు రోజుల హైదరాబాద్ పర్యటన ముగించుకొని పుట్టపర్తి బయలుదేరి వెళ్లారు. అక్కడ సత్యసాయ బాబా శత జయంతి ఉత్సవాలలో రాష్ట్రపతి పాల్గొంటున్నారు. అంతకు ముందు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గ సహచరులు బేగంపేట విమానాశ్రయంలో రాష్ట్రపతికి వీడ్కోలు పలికారు. కాగా

పుట్టపర్తి విమానాశ్రయంలో రాష్ట్రపతికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు, మంత్రివర్గ సహచరులు స్వాగతం పలికారు.

**డెస్క్**

------------------------

ఉపరాష్ట్రపతి-పుట్టపర్తి

ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ఈ రోజు పుట్టపర్తిలోని సత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హాయర్ లెర్నింగ్ 44వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరవుతారు. రేపు , శ్రీ సత్యసాయి హిల్ వ్యూ స్టేడియంలో జరిగే శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకలకు రాధాకృష్ణన్ హాజరవుతారు. పాలసముద్రంలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, పరోక్ష పన్నులు, మాదకద్రవ్యాల కొత్త క్యాంపస్‌ను సందర్శిస్తారు. ఆల్ ఇండియా సర్వీసెస్, సెంట్రల్ సివిల్ సర్వీసెస్ ట్రైనీ ఆఫీసర్ లను ఉద్దేశించి ప్రసంగిస్తారు.

**ఎస్ఎస్డీ**

----------------------

**తలసీమియా:**

తలస్సెమియా వ్యాధి పీడితులకు ఉచిత చికిత్స అందించేందుకు కోల్ ఇండియా లిమిటెడ్ సామాజిక బాధ్యతగా చేపట్టిన పథకాన్ని తలస్సెమియా పీడిత రాష్ట్రాలకు అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నట్లు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చెప్పారు. తలసీమియా పీడిత పిల్లలకు చికిత్స అందించే విషయమై కోల్ ఇండియా లిమిటెడ్, రెయిన్ బో పిల్లల ఫౌండేషన్ - కేంద్ర మంత్రి సమక్షంలో ఈ రోజు హైదరాబాద్ లో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నా . ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ... తలస్సెమియా బాల్ సేవా యోజన కింద కోల్ ఇండియా లిమిటెడ్ 17 ఆసుపత్రుల ద్వారా ఇంతవరకు ఎనిమిది వందల మంది పిల్లలకు చికిత్స అందించిందని చెప్పారు. తాజా ఒప్పందంతో రెయిన్ బో ఫౌండేషన్ ఆ జాబితాలో 18వ సంస్థగా నిలిచిందని తెలిపారు. ఆరోగ్య రంగంలో కేంద్ర

ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందన్న కేంద్ర మంత్రి - ఆయుష్మాన్ భావ కార్యక్రమం కింద ఇంతవరకు లక్షా 75 వేల కోట్ల రూపాయిలను చేర్చు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోల్ ఇండియా లిమిటెడ్ ఉన్నతాధికారులు రేయిన్ బో ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు.

**MSL**

---------------------------

భట్టి-రహదారులు

2047 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మూడు ట్రిలియన్ డాలర్ల స్థాయికి తీసుకు వెళ్లే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. పెట్టుబడులకు అనువైన అంశాలు, నైపుణ్యంగల మానవ వనరులతో లక్ష్యాన్ని సాధించగలమని విశ్వాసం వ్యక్తం చేశారు. నిన్న హైదరాబాద్ లో కార్పోరేట్ కంపెనీల ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. రాష్ట్రంలో రహదారుల మెరుగుకు ప్రభుత్వ ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, తమ ప్రభుత్వం ఏర్పాటైన రెండేళ్లలో లక్ష కోట్ల రూపాయల అంచనాలతో ప్రణాళికలు రూపొందించిందని ఇప్పటికే 60 వేల 799 కోట్ల రూపాయల విలువగల పనులకు అన్ని రకాలు అనుమతులు లభించాయని, మరో 28 వేల కోట్ల రూపాయల పనులు ప్రతిపాదన దశలో ఉన్నాయని ఉప ముఖ్యమంత్రి వివరించారు. హైదరాబాద్ ప్రతిపాదిత ఫ్యూచర్ సిటీ నుంచి ఆంధ్రప్రదేశ్ లోని అమరావతి మీదుగా మచిలీపట్నం రేవు వరకు గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి అన్ని రకాల అనుమతులు లభించాయని తెలిపారు.

**డెస్క్**

----------------------

వాహనాల తనిఖీ-పొన్నం

రాష్ట్రంలో రహదారి ప్రమాదాలు, మరణాలను గణనీయంగా తగ్గించేలా కార్యాచరణను చేపట్టాలని, అందులో భాగంగా వాహనాల తనిఖీలను మరింత కఠినంగా నిర్వహించాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో 33 జిల్లా స్థాయి బృందాలు, 3 రాష్ట్ర స్థాయి బృందాలు నిరంతర తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. నిన్న హైదరాబాద్ లో రవాణా శాఖ ఉన్నతాధికారుల ఏర్పాటైన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పరిమితికి మించి బరువుతో వెళ్లే వాహనాలను సీజ్ చేయాలని, అలాంటి తప్పు రెండవ సారి కూడా జరిగితే వాహనం పర్మిట్, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయాలని అదేశించారు. భారీ వాహనాల డ్రైవర్లకు పునశ్చరణ తరగతులు నిర్వహించాలని అన్నారు. రవాణాశాఖలో అపరిష్కృతంగా ఉన్న ఖాళీలను భర్తీ చేయడంతో పాటు, పదోన్నతులపై చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులకు సూచించారు.

డెస్క్

------------------------

అందెశ్రీ సంస్మరణ

ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ సంస్మరణ సభ ఈ మధ్యాహ్నం 2గంటలకు రవీంద్రభారతిలో జరుగుతుంది. ముఖ్యమంత్రి రేవంత్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు పాల్గొంటారు.

**పీటీసీ..హైదరాబాద్**

--------------------

నిధులు విడుదల

రైతులకు సన్నధాన్యంపై బోనస్, మహాలక్ష్మి పథకం కింద వంట గ్యాస్ రాయితీ, మైనర్టీల బకాయల చెల్లింపుల కోసం తమ శాఖ 480 కోట్ల రూపాయలు విడుదల చేసిందని ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఒక ప్రకటనలలో తెలిపారు.

డెస్క్

-----------------------------

చిత్రోత్సవం

ప్రాంతీయ, జాతి,భాషా బేధాలు లేకుండా అందరిని ఏకం చేసే మాధ్యం  సినిమా అని గవర్నర్  జిష్ణుదేవ్ వర్మ అన్నారు.  నిన్న హైదరాబాద్ లో జరిగిన తెలంగాణ ఈశాన్య రాష్ట్రాల చిత్రోత్సవంలో ఆయన మాట్లాడుతూ, వివిధ రంగాల మధ్య  విస్తృత భాగస్వామ్యానికి ఈ చిత్రోత్సవం దోహద పడుతుందని అన్నారు.

**పీటీసీ...హైదరాబాద్, డెస్క్**

-------------------------

అంగన్‌గస్ **వాడీలకు పాలు**

**రాష్ట్రంలోని** అంగన్‌వాడీ కేంద్రాల్లోని మూడు నుంచి అయిదేళ్ల వయసు గల చిన్నారులకు పోషక విలువలు గల పాలు సరఫరా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని,  ఆ మేరకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొంటున్నట్లు  విజయాడెయిరీ  ఎండీ  చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ములుగు జిల్లాలో ప్రయోగాత్మకంగా చేపట్టిన ఈ పథకాన్ని రాష్ట్ర మంతటా విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

**డెస్క్**

-------------------------------

విద్యుత్-  తుమ్మల

ఖమ్మం జిల్లా  రఘునాథపాలెం మండల వి. వెంకటాయపాలెంలో మంచుకొండ ఎత్తిపోతల పథకానికి  అనుసంధానంగా 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణానికి వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిన్న సాయంత్రం శంకుస్థాపన  చేశారు. వచ్చే సంక్రాంతిలోగా

దీనినిర్మాణం పూర్తయ్యేల చర్యలు తీసుకోవాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు.

**పీటీసీ...ఖమ్మం**

---------------------------

**కిసాస్ సమ్మాస్ రాజన్న**

ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసేందుకు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం ఎంతగానే ఉపకరిస్తోందని రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన లబ్ధిదారు పీసరి వెంకటేష్ చెప్పారు. ఆయన ఆకాశవాణితో మాట్లాడుతూ...

**బైట్ - పీసరి వెంకటేష్**

**పీటీసీ – రాజన్న సిరిసిల్ల**

-----------------------

వైజ్ఞానిక ప్రదర్శన

జిల్లా కేంద్రం ఆసిఫాబాద్ లో ఎల్లుండి రెండురోజుల జిల్లా స్థాయి 53వ బాల వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభమవుతుంది. రెండు రోజుల పాటు సాగే ప్రదర్శనకు జిల్లా ఇన్ చార్చి జూపల్లి కృష్ణారావు ముఖ్యఅతిధిగా హాజరవుతారని జిల్లా సైన్స్ అధికారి మధుకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలల నుంచి విద్యార్థులు తమ ప్రాజెక్టులతో పాల్గొంటారని తెలిపారు

**పీటీసీ....ఆసిఫాబాద్**

------------------------

**వాతావరణం**

ఆగ్నేయ బంగాళాఖాతంలోఈరోజు అల్పపీడన ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. ఇది పశ్చిమ వాయువ్య దిశలో కదిలి మరింత బలపడి ఎల్లుండికి

వాయుగుండంగా మారవచ్చని, దీని ప్రభావంతో రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో అక్కడక్కడా తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. ఇక, వచ్చే 3 రోజుల పాటు...కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుండి మూడు డిగ్రీలు తక్కువగా నమోదవుతాయని తెలిపింది.

**పిఎస్**

-----------------------------

మన్ కీ బాత్

ప్రధానమంత్రి నరేంద్రమోదీ నెలనెలా ఆకాశవాణి ద్వారా తన మనసులోని ఆలోచన లను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ కార్యక్రమం ఈ నెల 30వ తేదీ ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఈ కార్యక్రమానికి సంబంధించి ప్రజలు తమ ఆలోచనలను, సూచనలనుటోల్ ఫ్రీ నంబర్ 1800-11-7800కు కానీ, నరేంద్ర మోదీ యాప్ లేదా మైగవ్ ఓపెన్ ఫోరం ద్వారా ఈ నెల 28వ తేదీలోగా తెలియచేయవచ్చు.

**ఎస్ ఎస్ డీ**

--------------------------

హరీష్-కోదండ రెడ్డి

రాష్ట్ర ప్రభుత్వ తెచ్చిన భూభారతి చట్టం రియల్ ఎస్టేట్ వ్యాపారులకు వరంగా మారిందని మాజీ మంత్రి , బీఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శించారు. భూసమస్యలతో, తమ భూములకు రిజిస్ట్రేషనకాక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. సాదాబైనామ దరఖాస్తులన పరిష్కరించడంలో కూడా ప్రభుత్వం విఫలమైందని అన్నారు. కాగా, హరీష్ రావు ఆరోపణలకు రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి స్పందిస్తూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన ధరణి పోర్టర్ లోని తప్పిదాలే ఈ భూ సమస్యలకు కారణమని అన్నారు. తమ ప్రభుత్వం భూభారతి చట్టం ద్వారా సాదాబైనామాను క్రమబద్ధీకరిస్తోందని

చెప్పారు.  రైతల హక్కులను కాపాడేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి  దృఢ సంకల్పంతో పనిచేస్తున్నారని కోదండరెడ్డి చెప్పారు.

**డెస్క్**

------------------------